జగ్జీవన్‌రామ్ కృషి మరువలేనిది


పేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు


పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు తదితరులు


పేటలోని బస్టాండ్ సెంటర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను, పార్టీ నాయకులు

నందిగామ టౌన్: అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి బుధవారం నిర్వహించారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ విద్యావేత్తగా, మచ్చలేని నిస్వార్థ నాయకునిగా పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకొన్న వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పరచిన దార్శనికుడని చెప్పారు. పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు నెలకుదిటి శివ నాగేశ్వరరావు, గుడివాడ సాంబశివరావు, పట్టా శ్రీను, మారం అమరయ్య, పత్తిపాటి జయరామారావు, విశ్వనాధపల్లి కృపారావు, షేక్ యాకుబ్ వలీ, దొంతిమాల చంద్రశేఖర్, ఓర్సు జ్వాలా, పిల్లా జయరాజు, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు: దళిత జాతి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం ముచ్చింతాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ జక్కులూరి రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బేరోతుల నాగమణి, యూత్ సభ్యులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలులో తూర్పు బజారులోని జగ్జీవనరామ్ విగ్రహానికి జెడ్పీటీసీ నాగమణి పూలమాల వేసి నివాళులర్పించారు. మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు చాట్ల సుశీల, మండల ట్రేడ్ యూనియన్ నాయకులు దేరంగుల శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తపిస్తూ తన జీవితాన్ని అంకితం చేసిన బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలను సఫలీకృతం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, ప్రపంచ మేధావి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే ఉదయభానుతో పాటు పార్టీ నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఆశయాలు సఫలీకృతం అవ్వాలంటే, బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సీఎం వైఎస్ జగన్ పాలనలోనే అది సాధ్యం అవుతుందన్నారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, వైస్ చైర్మన్‌లు తుమ్మల ప్రభాకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ముత్యాల చలం,పార్టీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, విజయవాడ దుర్గ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు నంబూరి రవి, అల్లూరి కృష్ణవేణి, కౌన్సిలర్లు పందుల రోశయ్య, ఖాదర్‌బాబు, పార్టీ ఎస్సీసెల్ నేతలు అన్నెపాగ నరసింహారావు, అన్నెపాగ రమేష్, కన్నమాల శామ్యూల్, మల్లెల సాయి, చెరుకుమల్లి రాంబాబు, ఉప్పెల్లి ప్రసాద్, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు చారుగుండ్ల కొండ, బద్దూనాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మక్కపేట(వత్సవాయి): ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతిని మండల పరిధిలోని మక్కపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ముందుగా జగ్జీవన్‌రావ్ విగ్రహానికి సర్పంచ్ గుడేటి శారమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొలికపోగు నాగేశ్వరరావు, కుక్కల సుదర్శనం, ఎమ్మార్పీఎస్ నాయకులు కుక్కల సురేష్, యేశపోగు రవి, శ్రీను, మార్కపూడి బాబురావు, యేశపోగు రవిబాబు, శ్రీను, మార్కపూడి బాబు రావు, గుడేటి శివ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట అర్బన్: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సామినేని విశ్వనాథం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొదమల ప్రభుదాసు, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌కె.బాషా, కన్వీనర్ కేవీ.రత్నం, నాయకులు వంశీ, రాహుల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. తొర్రగుంటపాలెం బాబూ జగ్జీవన్‌రామ్ మాదిగ సంక్షేమ సంఘం సంఘ అధ్యక్షుడు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు బస్టాండ్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. సంఘ గౌరవ అధ్యక్షుడు అంబోజి శివాజీ, సంఘ ప్రతినిధులు లక్ష్మణ్, గోవర్ధన్, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. పట్టణ సమీపంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లైమ్ స్టోన్ మైన్స్ టౌన్‌షిప్‌లో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రామచందర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పాల్గొని ప్రసంగించారు. అసోసియేషన్ సెక్రటరీ డి.విజయకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్‌తో పాటు సర్వేశ్వరరావు, బలరాం, శ్రావణ్‌కుమార్, చంద్రశేఖర్, వర్మ, కేకే ధృవ, జీ.ప్రసాద్, డి.వెంకటేశ్వరరావు, ప్రసాద్‌బాబు, విశ్వాసరావు, కంప వెంకటేశ్వర్లు, హేమ నాయక్ తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ బీవీ రామారావు, సిబ్బంది జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

కంచికచర్ల: బాబూ జగజ్జీవన్‌రామ్ జయంతి బుధవారం కార్యాలయంలో నిర్వహించామని తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. డీటీ నాగుల్‌మీరా, ఆర్ఐ శిరీష, డివిజనల్ సర్వేయర్ రాజేంద్రప్రసాద్, సర్వేయర్ బసవరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో బాబూ జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి గ్రంథపాలకుడు రామ చంద్రుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవర్‌రాం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన నాయకుడని ఎంపీపీ కోటూరు శ్రీలక్ష్మీ అన్నారు. వీరులపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జగజ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జగ్గయ్యపేట: బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని షేర్‌మహ్మదోపేట గ్రామంలో ఎస్సీ నాయకులు దర్శినాల కమలేష్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. డప్పు కళాకారులు డప్పులు వాయిస్తూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ కాలనీవాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాదిగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు అంబోజి శివాజీ తదితరులు


పోలీస్‌స్టేషన్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఐ రామారావు, సిబ్బంది


జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజకుమారి

ఓటమి ఎరుగని నాయకుడు జగ్జీవన్‌రామ్

పెనుగంచిప్రోలు: ఓటమి ఎరుగని నాయకుడు మాజీ ఉప ప్రధాని జగ్జీవనరామ్ అని సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అన్నారు. పంచాయతీ కార్యాలయంలో బుధవారం జగ్జీవనరామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్ మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ముచ్చింతాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గాంధీ, సర్పంచ్ రాంబాబు


పెనుగంచిప్రోలులో జగ్జీవనరామ్ జయంతి కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగమణి తదితరులు


జగజ్జీవన్‌రావ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ శారమ్మ, జెడ్పీటీసీ దేవమణి



పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం


స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు

క్లుప్తంగా

రైస్ మిల్లుల్లో అధికారుల తనిఖీలు



పెనుగంచిప్రోలు: స్పందన కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముండ్లపాటి ప్రభాకర్ రైస్ మిల్లులో తాము ఇచ్చిన ధాన్యం మర ఆడించగా వచ్చిన బియ్యంలో రేషన్ బియ్యం కలిపి ఇస్తున్నారన్న ఫిర్యాదుతో జిల్లా డీఎస్‌ఓ కోమలి పద్మ బుధవారం గ్రామంలోని పలు మిల్లుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శాంపిల్స్ తీసుకుని వెళ్లారు. విచారణ అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు. పీడీఎస్ డీటీ రామమూర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రిన్సిపాల్ మృతి



కంచికచర్ల: మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న డాక్టర్ కె.శ్రీనివాస్ (47) బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందాడు. 2005 నుంచి మిక్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా 18 ఏళ్ల పాటు పని చేశాడని, గత ఏడాదిన్నర నుంచి ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తిస్తున్నారని ఫిజికల్ డైరెక్టర్ నిమ్మగడ్డ శౌరయ్య తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలున్నారు. విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఈఓ డి. పాండురంగారావు, డాక్టర్ జి.రాజేష్ తదితరులున్నారు.

మసీదు సందర్శన

కొణకంచి(పెనుగంచిప్రోలు): గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదును బుధవారం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సందర్శించారు. ఈ సందర్భంగా రంజాన్ మాస ఉపవాస దీక్షలను అడిగి తెలుసుకోవటంతో పాటు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

ప్రతి గడపకూ అభివృద్ధి, సంక్షేమం



జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. బుధవారం రాత్రి స్థానిక శ్రీమతి గెంటేల శకుంతలమ్మ(ఎస్‌జీఎస్) కళాశాల ఆవరణలో జగనన్నే మా భవిష్యత్తు..మా నమ్మకం నువ్వే జగన్ పేరుతో జరిగే కార్యక్రమానికి సంబంధించి పేట పట్టణ వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో ఉదయభాను ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ విలువలు, విశ్వసనీయతతో కూడిన రాజకీయాలు చేయడమే కాకుండా ప్రతి ఇంటి ముంగిటకు ప్రభుత్వ పాలనను తీసుకెళ్లిన ఏకైక ముఖ్యమంత్రిగా భారతదేశ చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోనున్నారని తెలిపారు. ఈ నెల 7 వ తేదీ నుంచి 20 వరకు సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులంతా కలిసి మన ముఖ్యమంత్రి నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అందని సంక్షేమాన్ని, నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందిన సంక్షేమాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు. నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభుత్వం చేయని అభివృద్ధిని, నేడు మనం చేస్తున్న అభివృద్ధిని, రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కూడా వివరించాలన్నారు. పేట పట్టణంలో రోడ్ల విస్తరణ, అభివృద్ధితో పాటు డ్రైన్ల నిర్మాణం, సీసీ రోడ్లు తదితర అభివృద్ధిని చేసి చూపించామని తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, పార్టీ నియోజకవర్గ యువ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, ఏఎంసీ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నేడు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ప్రారంభం

వీరులపాడు(కంచికచర్ల): గ్రామీణ ప్రాంతంలో నివసించే పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ను వీరులపాడు మండలంలోని నరసింహారావుపాలెంలో ఈ నెల 6వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ కోటేరు శ్రీలక్ష్మీ బుధవారం తెలపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు హాజరుకానున్నారన్నారు. ఈ ప్రాంత వైద్యులు, ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు విధిగా హాజరుకావాలని కోరారు.

ప్రీ స్కూళ్లుగా అంగన్‌వాడీ కేంద్రాలు


అంగనవాడీ కేంద్ర నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: అంగనవాడీ కేంద్రాలను ప్రీ స్కూళ్లుగా మారుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. చందర్లపాడు గ్రామంలో రూ. 13.5 లక్షలతో చేపడుతున్న నూతన అంగనవాడీ భవన నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలతో పాటు చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తామని చెప్పారు. ముఖ్యంగా అంగనవాడీ కేంద్రాలను అభివృద్ధి చేయటంతో పాటు శిథిలావస్థకు చేరిన, అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాల స్థానంలో అన్ని హంగులు, అత్యాధునిక వసతులతో నూతన భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ కస్తాల పున్నమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, సొసైటీ చైర్మన్ రాయల జానకిరామయ్య, సీడీపీఓ భాగ్యరేణుక, అంగనవాడీ సిబ్బంది, పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీవనోపాధితో పేదరిక నిర్మూలన


గొర్రెలు, మేకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: జీవనోపాధి కల్పించి నిరుపేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచటం ద్వారా పేదరిక నిర్మూలన సాధించవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామంలో జగనన్న జీవ క్రాంతి పథకంలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన గొర్రెలను బుధవారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలను అందించటంతో పాటు పలు రకాల పథకాలను ప్రవేశపెడుతూ స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ నల్లాని అయ్యన్న, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, నల్లాని సాయి, బండారుపల్లి కపిల్, పలువురు నాయకులు, మహిళా సమాఖ్య సభ్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త పారవేస్తే జరిమానా

జగ్గయ్యపేట అర్బన్: గృహాలు, షాపుల్లో వినియోగించిన చెత్త, వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో పడవేయకుండా మున్సిపాలిటీ వాహనాలకు అందజేయాలని, అలా చేయకుండా రోడ్లపై, కాలువల్లో పడవేసిన వారికి రూ.200 నుంచి రూ.1000 వరకు జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం పట్టణంలో పర్యటించిన కమిషనర్ ప్రధాన వీధుల్లో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి హెచ్చరికలు జారీ చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించుట, అమ్మటం ప్రభుత్వం నిషేధించిందని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి


మంచి నీటి సరఫరాపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు తెలిపారు. చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో తాగునీటి సరఫరాపై బుధవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగు, వాడుక నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. మంచి నీటి సరఫరా సక్రమంగా లేని ప్రాంతాల్లో అవసరమైతే ట్యాంకర్‌ల ద్వారా సరఫరా చేయాలని ఆదేశించారు. గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మెజార్టీ శాతం ప్రజలు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామ పంచాయతీ నిధులు వినియోగించాలని... చాలని పక్షంలో విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తామని చెప్పారు. సర్పంచ్ వీరమ్మ, వైస్ ఎంపీపీ నల్లాని రమాదేవి, సొసైటీ చర్మన్ నల్లాని అయ్యన్న, నాయకులు నల్లాని సాయి, బండారుపల్లి కపిల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం

నందిగామ టౌన్: మండలంలోని అంబారుపేట గ్రామంలో వేంచేసియున్న సత్యమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి రథోత్సవం నిర్వహించారు. విద్యుద్దీప కాంతులతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామంలో అమ్మవారి రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. జాతర మహోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సత్యమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారి రథోత్సవం ప్రారంభించారు. అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్ గరికపాటి భాస్కరం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావును సత్కరించారు.

మండలంలో 91 శాతం పింఛన్ల పంపిణీ



పెనుగంచిప్రోలు: మండలంలో బుధవారంతో సామాజిక పింఛన్ల పంపిణీ 91 శాతం పూర్తయినట్లు ఎంపీడీఓ ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తెల్లవారు జాము నుంచే పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నారన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పింఛన్లు లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తోందన్నారు.

కచ్చితమైన కొలతలు, హద్దులతో రీ సర్వే

కంచికచర్ల: జనగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం రీ సర్వే చేపట్టి కచ్చితమైన కొలుతలు, హద్దులతో ప్రభుత్వం పంపిణీ చేసి సర్వే హద్దు రాళ్లు పాతుతున్నామని తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. మండలంలోని పరిటాలలో బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు భూములను రీ సర్వే చేసి ఆ భూముల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సరిహద్దు రాళ్లను పాతారు. ఈ మేరకు తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు పొలానికి భూ హక్కు పత్రంతో హాజరుకావాలని కోరారు. స్టోన్ ప్లాంటేషన్ రైతులు, కౌలు రైతులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు. డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ రాజేంద్రప్రసాద్, డీటీ నాగుల్‌మీరా, ఆర్ఐ శిరీష, వీఆర్వోలు వేముల ప్రదక్షిణ రావు, వేల్పుల జనార్ధన్, సర్వేయర్ బసవరావు, రైతులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో అనూహ్య మార్పులు


జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగనన్న పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: చెప్పాడంటే.. చేస్తాడంతే అనేంతగా మాట మీద నిలబడిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పేరు తెచ్చుకున్నారని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో అనూహ్య మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలని తెలిపారు. ముఖ్యంగా ఇంటింటికీ వెళ్లి గత టీడీపీ పాలనలో చేసిందేమిటి.. మన ప్రభుత్వంలో ఏం చేస్తున్నామన్నది ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఈ నెల ఏడు నుంచి 20వ తేదీ లోగా ప్రతి గడపకు మనం చేసిన మంచి చేరాలని చెప్పారు. వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరి కొండారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌లు కందుల నాగేశ్వరరావు, వేమా సురేష్‌బాబు, మంచాల చంద్రశేఖర్, నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, రాయల జానకిరామయ్య, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.